తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
15 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత
- యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు
- అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టి నట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో లిరాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లి ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నివాళు లు అర్పించడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. మిగతా 2లో

## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి - ఉద్యోగాలకు మార్గం
- వీ-హబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీ-హబ్‌ను మిగతా 2లో



వార్తా లోపలి పేజీలో

### కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు

## తక్షణ చర్యలు చేపట్టాలి

- ప్రమాదాలు అధికంగా జరిగే (ఆక్సిడెంట్ స్పాట్) కమాన్ ఏరియాను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## దాతలు ముందుకు రాకపోతే నేనే కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా

✧ ఇచ్చిన మాటకు కట్టుబడి అంబేద్కర్ ఐర్లాండ్ 50 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం ✧ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా పనిచేయాలి ✧ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ✧ ఘనంగా అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



11లో

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన డీజీపి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.







# అంబేద్కర్ జయంతి వేడుకలు..

- ‘అరైవ్ అండ్ అలైవ్’ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ..
- గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్‌లో ఘనంగా నిర్వహణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు అండ్ వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న ‘అరైవ్ అండ్ అలైవ్’ రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. “నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను” అని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం:మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వీ-హబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీ-హబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి (సీఈవో) స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీ-హబ్ పనిచేస్తుందని అన్నారు. డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు. మహిళలు ఉత్పత్తి నాణ్యతతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి మరింత పరిజ్ఞానం అందించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ సదుపాయాలను నియోజకవర్గ స్థాయికి విస్తరించనున్నామని చెప్పారు. పెద్దపల్లి మహిళలు సహకరిస్తేనే వీ-హబ్ విజయవంతమవుతుందని, వారిపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు పెద్దపల్లిలో ప్రారంభమైన వీ-హబ్ రేపు రామగుండం, మంథని ప్రాంతాలకు విస్తరించనుందని చెప్పారు. శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏ 1ల్యాబ్ విజయవంతమై, ఇప్పుడు అన్ని పాఠశాలలకు విస్తరించే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఏ విద్య అయినా సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో మంచి ప్యాకింగ్ ఉన్న ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నందున, ఎస్. హెచ్. జి మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు కూడా ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని సూచించారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందని అన్నారు. లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీ-హబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణలో మొదటి స్థానం సాధించి ఇటీవల అవార్డు పొందిందని, దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ సదుపాయాలు కల్పించాలని మంత్రి కోరారు. ఓపి 200 నుంచి 1000కి పెరిగినట్టు, నెలకు 200 ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వీ-హబ్ మహిళా సంఘాల (ఎస్ ఎచ్ జి) ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడంలో కూడా వీ-హబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు ఈ వేదిక దోహదం చేస్తుందని అన్నారు. అదే విధంగా, ఆరు నెలల క్రితం అడవి శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఏ 1ల్యాబ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, తరువాత జిల్లాలోని పాఠశాలలకు విస్తరించామని తెలిపారు. ప్రస్తుతం టి-ఫైబర్‌తో కలిసి మంథని, రామగుండం, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు రోబోటిక్స్, టూల్స్‌పై సమ్మర్ క్యాంపులు నిర్వహించేం దుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంథని, ముత్తారం మండలాల పాఠశా లల్లో ఏ 1టూల్స్ ను పాఠ్యాంశంలో భాగంగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మంథనిలో టీ-వర్క్స్, పెద్దపల్లిలో టాస్క్, వీ-హబ్ వంటి సంస్థలు ఏర్పాటు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మరో నెలలో మంథనిలో మరో టాస్క్ కేంద్రం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని, అదే ఉత్సాహాన్ని వీ-హబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. పెద్దపల్లిలో వీ-హబ్‌ను విజయవంతం చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ-హబ్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రామగుండంలో జెన్కో కు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ను కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం లిఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని,ఎస్సీ,ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ,ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు డిసిపి రాంరెడ్డి, డిసిపి రామ్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూర్ శంకర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

## - అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్

## - ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఓదెల మండలం కొలనూరు గ్రామంలో తెలుగు ఇన్వెస్టర్ ఎస్ కే యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం,విద్య మరియు ప్రాథమిక హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.కేవలం విగ్రహాలను స్మరించుకోవడమే కాకుండా,ఆయన చూపిన బాటలో నడవడం మనందరి కనీస బాధ్యత అని ఉద్ఘాటించారు.నేటి యువత చదువు,క్రమశిక్షణ మరియు సామాజిక సమానత్వం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని వారు పిలుపునిచ్చారు.జై భీమ్ నినాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మాటూరి ఉపేందర్,పల్లె సుమన్,పల్లె సతీష్,బెజ్జాల రమేష్,చేనిగరపు నాగరాజు,తదితరులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.

### మహనీయుల ఆలోచనలకనుగుణంగానే

# రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంది

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్

**❑ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు**

**❑హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గీతే ❑8 మందికి కులాంతర వివాహాల ప్రోత్సాహక బాండ్ల అందజేత**



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు."ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక", రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్– అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యనీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచనలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని, గురుకులాల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని ఒకే రకమైన మెనూ తీసుకొచ్చారని వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ తన వద్ద పెట్టుకొని విద్య విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని వివరించారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలు తమ, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు.
ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సొంతింటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామన్నారు. నేతన్నలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. సుమారు రూ. 1000 కోట్లతో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తున్నామని చెప్పారు.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభలో మాట్లాడిన వారి మాటలు పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణం చేసుకుందామని చెప్పారు. వేములవాడలో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాల రచన**
బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని, అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. ఆయన అందరి వారు అని తెలిపారు. రోగాలు, యుద్ధాలు ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు నమోదు కావడం లేదని, దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో1,70,000మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే వీటిని దూరం చేయవచ్చని తెలిపారు.ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసే ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు. ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా పలువురు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం..**
అందరికీ పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బీ ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ×అరైవ్ అలైవ్× లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.
వాకథన్ కార్యక్రమం,డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరపున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ పార్టీ సీనియర్ నాయకులు, గుండవీణ స్వామి కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సీనియర్ నాయకులు గుండవీణ స్వామి మాట్లాడుతూ, డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు గుండవేణ స్వామి, పోల్దాసరి రాజయ్య, భూపెల్లి ప్రసాద్,నర్ల శ్రీనివాస్,ఎండి షబ్బీర్,ఇందారం రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యువతఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి-బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :**
మనోవేదనకు గురై యువత ఆత్మహత్యల బాట పట్టడం సామాజిక ఆవేదనకు గురిచేస్తోందని,ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కావని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు.మంగళవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొమరే గ్రామంలో 28 ఏళ్ల యువకుడు,సిద్దిపేటలో ఎంబీబీఎస్



విద్యార్థిని వంటి ఎంతో మంది యువత చిన్న చిన్న సమస్యలకే బలవన్మరణాలకు పాల్పడటం అత్యంత బాధాకరమని అన్నారు.తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 9న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,జ్యోతిరావు పూలే వంటి మహనీయుల పోరాటాలను గుర్తుచేస్తూ,మహిళల హక్కుల కోసం,ఆస్తి హక్కుల కోసం వారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు.వారి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట సర్పంచ్ మెడగొని శ్రీనివాస్,ఉప సర్పంచ్ మేకల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డిలతో పాటు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రవణ్, వెంకటేష్, కిట్టు యాదవ్, రఘు,మీడియా ఇంచార్జ్ తదితర బీసీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ కృషి మరవలేం

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
అణగారిన వర్గాల కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన కృషి మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ పాల్గొన్నారు.



## గన్నేరువరం పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



**గన్నేరువరం, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన ఖాతా లక్ష్మయ్య (50) వయస్సు ఈనెల 8వ తేదీ ఇంట్లో గొడవ పెట్టుకుని ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతని ఆచూకీ కనపడటం లేదు మంగళవారం అతని భార్య ఖాతా పద్మ ఫిర్యాదు మేరకు ఎస్సై నరేందర్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

* ప్రమాదాలు అధికంగా జరిగే (ఆక్సిడెంట్ స్పాట్) కమాన్ ఏరియాను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** కమాన్ ఏరియాలో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం పెద్దపల్లి కమాన్ ఏరియాలోని(ఆక్సిడెంట్ స్పాట్) ప్రమాదాలు అధికంగా జరుగుతున్న రోడ్డును లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డిలి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ఈ ప్రాంతంలో వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ప్రమాదం ఒక కుటుంబానికి తీవ్ర మానసిక, ఆర్థిక భారం కలిగిస్తుందని, ప్రతి ప్రమాదాన్ని అత్యంత గంభీరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కమాన్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయడం, రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ స్టికర్లు అమర్చడం ద్వారా విజిబిలిటీ పెంచాలని తెలిపారు.రోడ్డు భద్రతపై సమగ్ర చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,ఏ.సి. పి.కృష్ణ, ట్రాఫిక్ సి. ఐ.అనిల్ కుమార్,ఎస్.ఐ.లక్ష్మణ్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- పెంచికల్ పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ**



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పెంచికల్ పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ పిలుపునిచ్చారు. సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా కమాన్పూర్ మండలం పెంచికల్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత ఆయన సొంతం అన్నారు. ఆయన చూపించిన మార్గంలో నడుస్తూ.. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేద్దామని అన్నారు. వారితో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేశ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి ప్రవలిక, అంగన్వాడి కార్యకర్త దాడి కౌసల్య, నాయకులు బైరీఅంజయ్య గౌడ్, దాడి ఎల్లయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు..

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌లి రెడ్డి



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళ వారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వ హించిన వేడుకల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీలి మున్సిపల్ చైర్మన్ లిడాక్టర్ మమతా రెడ్డి కూడా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా మరియు న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు మరియు మండల్ నాయకులు ఉన్నారు.



## మండల ముస్లీం కమిటీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల ముస్లీం కమిటీ కార్యాలయంలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, ఉపసర్పంచ్ బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు అంజలి, ఆంజనేయులు, నారాయణ, గోపాల్, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, మెండే శ్రీనివాస్, పాల్గొని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా మన దేశంలో సమానత్వం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం కమిటీ గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయ్యుబ్, ఇర్ఫాన్, సాహెబ్, చాంద్ పాషా, డాక్టర్ అహమ్మద్, డీలర్ బాబా, లాల్ మహమ్మద్, ముస్తాక్, ఫోటో సూడియో షాదుల్, లతీఫ్, రజాక్, జాఫర్, షరీఫ్, షాబుద్దీన్, అజీముద్దీన్, హాజీ, సత్తార్, రఫీక్, ధర్వేశ్, అజీజ్, ఇమామ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మాల సంక్షేమ సంఘం, మాదిగ సంక్షేమ సంఘంతో పాటు మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల, ముస్లీం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆయన సేవలను స్మరించుకొని నేతలు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏజీపి పసుల కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ అంబేద్కర్ ఒకరిని ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఆయన కీర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ షేక్ సాబేరా బేగం గౌస్, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్, సర్పంచ్‌లు ఎలగందుల నరసింహులు, దొమ్మాటి నర్సయ్య, అందే సుభాష్, కమిటీ కో కన్వీనర్ మీసం రాజం ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, మహాత్ముల జయంతి కమిటీ అధ్యక్షులు నంది కిషన్, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, పందిళ్ళ లింగం గౌడ్, కమిటీ కో కన్వీనర్లు గుర్రాల రాజిరెడ్డి, కంచర్ల నర్సింలు, అంతేర్పుల తిరుపతి, సింగారం దేవరాజు, అజ్మీరా తిరుపతి నాయక్, శివరాత్రి లక్ష్మణ్, కోనేటీ పోచయ్య, దండు శ్రీనివాస్, ఎరుపుల శ్రీనివాస్, కొర్రి ప్రమోద్, మెండే శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అప్సరా అజ్జు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, ముస్లీం కమిటి మండల అధ్యక్షుడు షేక్ షాదుల్లా, గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయూబ్, లాల్ మహ్మద్, చాంద్‌పాష, డిలర్ బాబా, డాక్టర్ హైమద్, షాదుల్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు శంకర్, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంతేర్పుల ఎల్లయ్య, అంతేర్పుల గోపాల్, హన్మయ్య, ఎనుగందుల దేవరాజు, ఆంజనేయులు, బాయికాడి రామచంద్రం, అంగూరి నవీన్, ప్రవీణ్, ఎరుపుల తిరుపతి, గడ్డం జితేందర్, కొత్త చిన్నయ్య, బుర్కా శ్రీనివాస్, జిడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.





## తాళం వేసిన ఇంట్లో దొంగతనం..

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మరో దొంగతనం చోటు చేసుకుంది. మంగళవారం ఎస్సై అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద కొడప్గల్ గ్రామానికి చెందిన దొమ్మంటి ప్రవీణ్ రెడ్డి ఈ నెల 6వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కి వెళ్లారు. ఇంటి తలుపులు తెరిచి ఉన్నట్లు పక్కింటి వాళ్లు తెలుపగా ఇంటికి వచ్చారు. బీరువాలో దాచిన 250 గ్రాముల వెండి పళ్ళెం, 5000 రూపాయలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర అపారం

**-ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర అపారమని, సమానత్వం, స్వేచ్ఛ, నాయ్యం అనే మౌళిక విలువలపై నిర్మితమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య కొనియాడారు. మంగళవారం అంబేద్కర్135వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి జయంత్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచశీల జెండాను ఆవిష్కరించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సుందరీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందిందించడంలో కీలక పాత్ర పోషించి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను భారతీయుల హృదయాలలో నాటాడన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, వీకేపీ ఏజెంట్ నెహ్రూ, డీజీఎం వర్క్‌షాప్ ఎర్రం వెంకటరాంరెడ్డి, ఎజీఎం (ప) పీ. అరవింద్ కుమార్, ఐఈడీ చంద్రశేఖర్, నరేందర్ రెడ్డి, ఇతర నాయకులు పెరుక మొగిలి, బొక్కల శ్రీనివాస్, శనిగారం పోచయ్య, బి.శంకర్ నాయక్, కొత్త సత్యనారాయణ రెడ్డి, పోగుల వీరారెడ్డి అన్నీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలి



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని, పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి బస్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం శ్రీపాదరావు 27వ వర్ధంతి నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాద రావు చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. శ్రీపాద రావు ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొలుగూరి కమల్, సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, నాయకులు కోల అనిల్, తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, అరగొండ రాజ్ కుమార్, గడ్డం సాయి, చందా శంకర్, వెంకటేష్, విజయ్, సిరిసిల్ల శంకర్, ధర్గుల సతీష్, కనుకుంట్ల సదానందం, రామస్వామి, బాలసాని ప్రవీణ్ గౌడ్, ఆరే తిరుపతి, నితీష్, పూసాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# మన దేశానికి ఆరాధ్య దైవం బారతదేశం డా" అంబేద్కర్

**○నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యం ఆర్ పి.ఎస్. రాగటి సత్యం**



**ముస్తాబాద్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి ఆద్వర్యంలో జరిగిన బారత రత్న డా" బాబా సాహేబ్ అంబేద్కర్ 135 జయంతి సంధర్బంగా సైన్ లో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవంలో యం.ఆర్.పి.ఎస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగటి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో ఒక ప్రత్యేకమైన సనాతన సిద్దాంతం తో ప్రజలు కన్ ఫ్యూజలో ఉన్నారు. ఏ మతం ఏ దేవుల్లు ప్రజలకు ఏమి లాభం చేసారో తెలియదు కానీ. ఈ దేశ ప్రజలందరికీ, మహిళల కు అందరికీ సమాజంలో సమాన స్థానాన్ని కల్పించిన బారతరత్న డా బాబా సాహేబ్ అంబేద్కర్ మన దేశానికి నిజమైన ఆరాధ్య దైవం అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల లో ఏబిసిడి వర్గీకరణ ఈ దేశం అంతటా తప్పుకుండా జరగాలి. ఇదే బాబా సాహేబ్ ఆశయం అని ఆయన రాజ్యాంగంలో పొందుపరిచారు దానికోసమే మందకృష్ణ నేడు పోరాడుతున్నారని రాగటి సత్యం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ కవి రచయిత బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ అద్యక్షులు నాగెల్ల దేవానంద్ ఆత్మీయ అతిథిగా హజరయ్యారు. సైన్ కల్యాణ్ నివాస్ లో తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి శాఖ ఆద్వర్యంలో సంస్థ ప్రతినిదులు అందరూ సమావేశమై డా, అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి మిఠాయిలు పంచుకుని ఒకరి ఒకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ పౌండర్ ట్రస్టీ మెంబర్ నల్లా మల్లికార్జున్ రావు , ట్రస్టీ మెంబర్ కొమ్ము రంగరాజు , అద్యక్షులు ఎరూల లక్ష్మన్ , ప్రధాన కార్యదర్శి గంటాని బాలకృష్ణ, కోశాదికారి గంగడోల్ల రాజారామ్, వైస్ ప్రసిడెంట్ నల్లూరి బాబు, వైస్ ప్రెసిడెంట్ ఏనుగంటి నరేంద్ర, సీనియర్ నాయకులు జోగు రాజలింగం, చెప్యాల బాబు, రాగుట్ల బాలయ్య , ఎర్రోల్ల శంకర్, శంకర్ సంటి. బాబు మేకల , తదితరులు పాల్గొన్నారు. ఈనెల 19 ఆదివారం రోజు సైన్ ధారావిలో మనోహర్ జోషి కాలేజి గ్రౌండ్ లో జరిగే ఎస్సీ వర్గీకరణ సభకు మందకృష్ణ గారు ముఖ్య అతిథి గా రానున్నారని మహారాష్ట్ర దలితులతో పాటు తెలుగు దలితులంతా ఈ సభకు వేల సంఖ్యలో పాల్గొనాలని ఈ సమావేశంలో నిర్ణయించారు

# సుందరగిరిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**○అంటారనితనం,వివక్షపై అలుపెరుగని పోరాటం..**

**○భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయా సాధనకు కృషి చేయాలి..**

**చిగురుమామిడి ఏప్రిల్14(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా మండలంలోని సుందరగిరి గ్రామంతోపాటు అన్ని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి ఆయన చేసిన కృషిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితనం,వివక్షలపై అలుపు ఎరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ అందరివాడని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి, సుందర గిరి అంబేద్కర్ సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎల గందుల సంపత్,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు వంతడుపుల కనకయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్, ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, మంతెన ప్రియాంక మహేందర్, పెసరి ప్రమీల శ్రీనివాస్,కావటి మంజుల, మాజీ సర్పంచులు శ్రీమూర్తి రమేష్, వంతడుపుల వెంకటస్వామి,నాయకులు కక్కర్ల



వెంకటేశం, కొమ్ము కొమురయ్య, ఎలగందుల లక్ష్మణ్,ఎనగందుల సురేందర్, ఎలగందుల శ్రావణ్ కుమార్,వంతడపుల తిరుపతి,వంతడుపుల శ్రీనివాస్, జేరిపోతుల శ్రీనివాస్,ఎలగందుల ప్రశాంత్, మంతెన దుర్గయ్య,కంది రమేష్,పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ లో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు:

జనం సాక్షి రాయికల్:
అల్లిపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్ , మరియు గ్రామ వార్డు మెంబర్స్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ ..దేశానికి సమానత్వం, న్యాయం, మరియు స్వేచ్ఛ వంటి అత్యున్నత విలువలను ప్రసాదించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం నేడు ప్రతి పౌరుడికి హక్కుల రక్షణ కవచంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ యువత వివిధ పార్టీల నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని బాబాసాహెబ్‌కు ఘన నివాళులు అర్పించారు.





# అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి

**చొప్పదండి, ఏప్రిల్ 14 (జనంసాక్షి ):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాం గం వల్లే మున్సిపల్ చైర్ పర్సన్ చేస్తున్నానని ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువరానిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, ఎస్సై నరేష్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..**

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్..**

**జమ్మికుంట, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన కౌన్సిలర్లు, పలు రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని వారు అన్నారు. అంబేద్కర్ బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపర్చిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరీ రక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలి రాజ్యాంగం రచించాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ ఆలీ, పలు వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆర్మూర్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ వన్నెల దేవి శ్రీనివాస్ పూలమా లలతో ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. వారి ఆశయాలను అనుసరిస్తూ, స్మరిస్తూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత





**కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
కరీంనగర్ రూరల్ పరిధిలో పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో అక్రమ ఇసుక రవాణా వెలుగులోకి వచ్చింది. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి వెంకటేశ్, కొత్తూరి కుమార్ అనువారు ఎటువంటి అనుమతులు లేకుండా తమ ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా, దుర్శేడ్ గ్రామంలోని గోపాల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సి.ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెక్ట్ షీట్లు కూడా తెరవబడతాయని హెచ్చరించారు.

# కేసీఆర్ దరిద్రపు పాలనలో పిల్లల భవిష్యత్తు నాశనం

## త్వరలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఏర్పాటు: బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**ఎడపల్లి, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :**
గత పది యేళ్ల కెసిఆర్ పాలనలో పిల్లల భవిష్యత్తుని నాశనం అయిందని, ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం సాయంత్రం ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కుర్నాపల్లి నుండి మల్లెపాడ్ మీదుగా ఎరాజ్ పల్లి వరకు 5 కోట్ల 10 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్నారని అయితే చేసిన పనులను ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. గత కేసీఆర్ పాలనలో ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్రంను భ్రష్టు పట్టించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, వైద్యంకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని దాంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఉచిత బస్సు, పెన్షన్ వంటి సౌకర్యాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి సర్పంచ్ పరిగె సాయిలు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, రజిత యాదవ్, కుర్నాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, గాంధారి హనుమంత్ రెడ్డి, సంజయ్, గంగాధర్, ఐటీ సాయిరెడ్డి, ఎజాజ్, తాహెర్, రత్నాకర్ రెడ్డి, పంచాయితీ రాజ్ అధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబెడ్కర్ 135 వ జయంతి ఉత్సవాలు

**ఆర్మూర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వాహహించారు.ఈ కార్యక్రమంలో పలువురు.ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర లో ఆయన పడిన కష్టలను అంటరాని వాడని బడినుండి వెలివేసిన కాని అక్కడే దైర్యం తో బడి ద్వారం దగ్గర కూర్చుండి చదువు నేర్చుకున్నారు. ఆచదువు నేడు భారత దేశ రజ్యాంగం రాసేవరకు వెళ్ళింది ఆలా పట్టుదలతో చదివి ప్రపంచంలో నే మేధావి ఒక్కడే అని అది అంబేద్కర్ రె అని లండన్ లోని విశ్వ విద్యాలయం గుర్తించి ప్రపంచనికి చాటి చెప్పింది అలాంటి మహానుభావుని జయంతి ని ఘనంగా నిర్వహించిన గ్రామ పంచాయతి పాలక వర్గం అలాగే మాల సంఘం సభ్యులు ఉద్యోగులు యూత్ కలసి సమిష్టిగా అంబేద్కర్ జయంతి ని నిర్వహించడం గుర్వకారణం ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు వీడిసి సభ్యులు, బీసీ లు మాదిగ యువత ఉద్యోగులు పాల్గోని అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు.



## రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించిన ఎస్ఐ

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ రోడ్డు భద్రత, సురక్షిత ప్రయాణంపై మండల ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వేగంగా వెళ్లకుండా సురక్షితంగా గమ్యాన్ని చేసుకోవాలని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## నెరవేరనున్న ఇబ్రహీంపూర్ రైతుల చిరకాల కోరిక
## వాగుపై వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**ఎడపల్లి, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని ఇబ్రహీంపూర్ రైతులు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న వాగుపై వంతెన నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎడపల్లి కి వచ్చిన ఆయనను ఇబ్రహీంపూర్ రైతులు కలవడంతో పాటు పరిస్థితిని వివరించారు. దాంతో స్పందించిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులకు వాగుపై వంతెన నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వాగు నుండి మొరం వేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దాంతో రైతులు ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న వంతెన నిర్మాణం పనులు ప్రారంభం కావడంపై ఇబ్రహీంపూర్ రైతులు హర్షం వ్యక్తులు చేస్తున్నారు. ఈ మేరకు సుదర్శన్ రెడ్డిని కలిసిన వారిలో జనగం మోహన్ రెడ్డి, కంజర్ వినాయక రాజు, కటకం చిన్న సాయిలు, పడిదం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. అనంత రైతులు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.





## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు..

**ఆర్మూర్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి):**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం,సమానత్వం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయనకు నా వినమ్ర నివాళులుతెలియజేశారు.ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని మనం సంకల్పిద్దాం." ఆయన అన్నారు.

## హోటల్లో ప్లాస్టిక్ గ్లాసులు వాడను

**కమ్మర్పల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి)**
మండలంలోని చౌటపల్లి గ్రామంలో మంగళవారం రోజున అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛందంగా భూమన్న కృష్ణ తన హోటల్లో ప్లాస్టిక్ ని వాడకుండా గాజు గ్లాసులనే నిత్యం ఉపయోగిస్తున్నాడని తెలుసుకొని, చౌటుపల్లి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున శాలువతో ఘనంగా ఆయనను సత్కరించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ని నిషేధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహబూబ్ ఎంప్లాయిస్ నాయకులు వడ్నాల రాజేశ్వర్,సింగరి సత్యనారాయణ, సింగరి రాజేశ్వర్,ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆర్మూర్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి):**
ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.గ్రామ సర్పంచ్ గొల్లపల్లి కావ్య ప్రవీణ్ గౌడ్,డాక్టర్ స్రవంతి,గట్క పోషన్న,పంచాయతీ సెక్రెటరీ నవీన్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో..

**అంతర్గాం, జనంసాక్షి :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...నిమ్న ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.అనంతరం ఇటీవల బార్ కౌన్సిల్ సభ్యురాలి గా ఎన్నికైన చందాల శైలజ ను ,క్రీడా కార్యదర్శి అసంపల్లి రవీందర్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనం గా సన్మానించి మెమెంటో సత్కరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి గుజ్జేటి సత్యనారాయణ,నాయకులు కుడిది వెంకటేష్,ముచ్చకుర్తి కుమార్ ,గజ్జెల ప్రసన్న చెలికల పద్మజ ,ముక్కెర అంజలి,జవ్వాజి శ్రీనివాస్,దాట్ల కిరణ్ కుమార్,షానవాజ్ ఖాన్,చిదురల రమేష్,మార్కాపురి తిలక్,సీనియర్ జూనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి,ఎస్.సంజయ్ కుమార్,ఎన్.కిషన్ రావు,కొసన శ్రీనివాసరావు,పూర్మ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సమ్మె వినతి

**ఆర్మూర్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పూలమాలతో ఘనంగా సత్కరించి సమ్మెకు సంబంధించిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు.టీవీఏఈ జేఏసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన సమ్మె కార్యాచరణ పిలుపులో భాగంగా ఆర్మూర్ డివిజన్ కార్యాలయంలో ఎన్పీడీసీఎల్ కంపెనీ కన్వీనర్ హెచ్.శ్రీకాంత్,కో చైర్మన్ తలారి తిరుపతి,వైస్ చైర్మన్ తూర్పు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 7వ రోజు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఏడవ రోజు సమ్మెను విజయవంతం చేయడం జరిగిందని,టీవీఏఈ జేఏసీ హక్కుల కోసం పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్మన్ నూత్ పల్లి గంగాధర్,జిల్లా జేఏసీ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఏ.నరేష్ ఆర్మూర్ డివిజన్ కన్వీనర్ పి.సుధీర్,రాజ్ మోహన్ రెడ్డి, యం. ఎల్లన్న, ఎల్.రమేష్ పి.నర్సయ్య,యం.అశోక్, సిహెచ్.సత్యనారాయణ, ఏ. మహేందర్, మూల శ్రీనివాస్ పోతులసాయిలు, ఎస్.కె.పీర్ బాషా, టి.నాగ రాజు,మురళీ,విజయ్, గణేష్ రాకేశ్ కుమార్, సత్యనారాయణ, రాజేందర్, ప్రణీత్, స్వామి, ఇసముద్దీన్, ఆంజనేయులు,రవికుమార్, చారీ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై నాయకులచే ప్రతిజ్ఞ.



**ఆర్మూర్, ఏప్రిల్ 14(జనంసాక్షి):**
రోడ్డు భద్రత కోసం ఆర్మూర్ పోలీస్ శాఖ ఎరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత ప్రచారాన్ని అన్ని పార్టీల నాయకులు, సంఘాలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతిజ్ఞ చేయించారు. ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,కాంగ్రెస్ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజి చైర్మన్ గంగాధర్,బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్,ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర రావు,ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సూచించిన అడుగుజాడల్లో నడవాలి: ఎంపీఓ

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన అడుగుజాడల్లో నడవాలని పెద్ద కొడప్గల్ ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని, అందరికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్,ఈ,గా టి. వేణుమాధవ్ పదవీ బాధ్యతల స్వీకారం

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**



సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి. వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఈ పదవిలో కొనసాగుతున్న బి. బిక్షపతి ములుగు జిల్లా ఎస్,ఈ,గా బదిలీ కావడంతో, వారి స్థానంలో వేణుమాధవ్ ను నియమించారు.వేణుమాధవ్ ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తూ ఉండగా, సిరిసిల్లకు బదిలీపై వచ్చారు. గతంలో జనగామ జిల్లాల్లో సూపరిటెండింగ్ ఇంజనీర్గా సేవలందించారు. జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని వేణుమాధవ్ తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

## గౌడ విద్యార్థులకు ఘన సన్మానం



**చొప్పదండి, ఏప్రిల్ 14 (జనం సాక్షి):**
చొప్పదండి పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె సాయికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు బుర్ర అర్చన, మంద శివాని, జాగిరి బిందు, జాగిరి పూజ, పేరుమండ్ల విజయ్ కుమార్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ లు వారికి శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, పూదరి మధు, బోడిగే శ్రీనివాస్, బోడిగే గంగరాజు, బుర్ర హరీష్, బొడిగే అనిల్, బుర్ర రవి, జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది అంబేద్కర్ సిద్ధాంతాలు..

**ముత్తారం ఏప్రిల్ 14(జనంసాక్షి)**
భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాసర్పంచులు వివిధ పార్టీల నాయకులతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్ఞానం మనిషి జీవితానికి పునాది అని, సమానత్వం,సౌభ్రాతృత్వం, స్వేచ్ఛే నిజమైన ప్రజాస్వామ్యానికి మూలస్థంభాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి సేవ చేయడం మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్ సర్పంచులు సుధాటి రవీందర్ రావు, మెంగని సమత తిరుపతి, పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి, అత్తే చంద్రమౌళి,అన్నపూర్ణ ఉపేందర్, పెగడ తిరుమల కుమార్,రాపెల్లి రాజయ్య,ఇండ్ల కృష్ణ వేణి సదానందం,రాజేశ్వరి రాజయ్య, ఊట్ల చరణ్,చిలువేరి జ్యోతి లక్ష్మణ్, తోపాటు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .





## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మిట్టపెల్లి జాను ని ఘనంగా సత్కరించారు

**కథలాపూర్ ఏప్రిల్ 14(జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన మిట్టపెల్లి జాన్ నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో సత్తాచడు ఓపెన్ కేటగిరీలో లో రాష్ట్రస్థాయి 239 వ ర్యాంక్ సాధించాడు జాన్ ప్రస్తుతం కథలపూర్ మండలం తక్కల్లపల్లి ఏం ల్ హెచ్ పి విధులు నిర్వర్తిస్తున్నారు మొట్టపెల్లి కిషన్ - దివ్య దంపతులకు చిన్న కుమారుడు. జాన్ పదవ తరగతి వరకు కథలాపూర్ మోడల్ స్కూల్ లో చదివాడు. హైదారాబాద్ లో ఇంటర్, సికింద్రాబాద్ లో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించాడు. హైదారాబాద్ లోని ఎం ఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి లో నర్సింగ్ ఆఫీసర్ గా ఎంపికైన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజక ఇంచార్జీ కాశవత్తుల లక్ష్మి రాజం, మరియు కథలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మారం పెల్లి వినోద్, నల్ల గంగారెడ్డి, నల్ల నరేందర్, నల్ల శంకర్, తరి రవి, తెడ్డు అంజయ్య, ప్రేమ్, నల్ల రాజు కథలాపూర్ మండల అంబేద్కర్ సంఘాల నాయకులు మిట్టపెల్లి జాన్ నీ ఘనంగా సత్కరించారు.

## జన్క్ పుడు వద్దు ఆరోగ్యం ముద్దు



**కథలాపూర్, ఏప్రిల్ 14(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని పోసానిపెట్ గ్రామంలో మంగళవారం రోజున చిన్న పిల్లల ఆరోగ్య రీత్యా ఆలోచనతో గ్రామంలోని పలు వీధులలో జన్క్ ఫుడ్ వద్దు ఆరోగ్యం ముద్దు అనే నినాదం తో పోషణ పకవాడు భాగంలో ర్యాలీ పిల్లలకు బయట ఫుడ్ వద్దు ఇంట్లో చిరు ధాన్యాలతో చేసినవి పెట్టాలి అని పోసానిపెట్ సర్పంచి ఆకుల సుజాత రాజేందర్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో తెలియజేసారు.

## అంబేద్కర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ

కమ్మర్పల్లి ఏప్రిల్ 14(జనంసాక్షి)
భారత రాజ్యాంగ నిర్మాత మానవ హక్కుల ప్రదాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని బీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున ఎస్సై జీ. అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన సీఐ సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్నీ అందించి ప్రతి పౌరుడికి విద్యా రాజకీయాలు, ఉద్యోగం, సమానత్వం స్వేచ్ఛ ఓటు హక్కు కల్పించిన విశ్వమేధావి, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజు,సర్జన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా..

# అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు..

## ఐ.టి. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




గోదావరిఖని, జనంసాక్షి :
అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ,హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు.స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయనీ జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమాననీ ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ది పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులనీదరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ది, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు.
రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ . అంబేద్కర్ దని అన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నుందుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ది పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ది చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్ గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు.
సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్ననీదుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం పై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్దికి ఏమీ అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు , పేదలు పైకెదగాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య లక్షణాలను పేర్కొంటూ మాజీ బి సి కమిషన్ ఛైర్మన్ బి. సి. రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు , భాద్యతలు రాజ్యాంగనీ గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్ , కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను , భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి , ఎం ఎల్ ఎ అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సభా ప్రాంగణంలో అరైవ్ ? అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు కానీపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,పోషనీ , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మనం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, (జనంసాక్షి) :
మన సమాజం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన అని, ఆనాడు ఆ ఆలోచన చేసిన మహత్మాజ్యోతిరావు పూలేను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో అంబేద్కర్‌నగర్, ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటి వరకు మహనీయుల చరిత్రను తెలుసుకోమో అప్పటి వరకు చరిత్రను సృష్టించలేమన్నారు. 199 సంవత్సరాల క్రితం మనకోసం ఆలోచించి అవమానపడి చనిపోయిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మనకు ఓటు ఉంటేనే గౌరవిస్తరని ఆనాడే ఆలోచన చేసి ఓటు ఇచ్చినా ఇవాల్టి వరకు ఎదుటి వాళ్లు ఎందుకు గౌరవించబడుతాండ్లో బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఎందుకు అగౌరవించబడుతుండ్లో అర్థం కావడంలేదని ఆయన వాపోయారు. మహనీయులు ఎప్పటి వరకు సమాజంకు తెలియదో అప్పటి వరకు గౌరవించబడమని అర్థం అయిందని, ఆ అమానం నుంచి ఉద్భవించిందే ఈ మహనీయుల దీక్ష అని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే తమకు ఆదర్శమని, ఆ దిశగానే పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాపరులను స్థానిక నాయకులు పూలతో అభిషేకం చేసి అభినందనలు తెలిపారు.

## జిపి కార్యాలయాల్లో అంబేద్కర్‌కు నివాళులు



మంథని, ( జనంసాక్షి ) :
పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీల కార్యాలయాల్లో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జిపి, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతూ.. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా దేశానికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# నిరుద్యోగులకు మంచి అవకాశం..

## పుట్టగొడుగుల పెంపకంపై ఉచితశిక్షణ



**బాన్సువాడ ఏప్రిల్ 13 ( జనంసాక్షి)**
బాన్సువాడ: కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఖీూఇఎ) ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్ తెలిపారు.ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణకు కామారెడ్డి జిల్లా పరిధిలోని నిరుద్యోగ పురుష అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచితంగా శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా కల్పించబడతాయని తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ట్రైబల్ గురుకుల వెనుక ఉన్న ఆర్‌సెటి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం 9247540478 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.



# బిఆర్‌టియూ నుంచి సిఐటియూ లోకి 30 మంది మున్సిపల్ కార్మికుల చేరిక

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఉ ఎంప్లాయిస్ యూనియన్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌లో బి ఆర్ టి యూ నుంచి 30 మంది మున్సిపల్ కార్మికులు సిఐటియూలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ ఇది శుభ పరిణామమని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, కోశాధికారి జి. రాజేశం కార్మికులకు కండువాలు వేసి ఆహ్వానించారు. కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళ కన్వీనర్ ముక్కెర బుజ్జమ్మ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి రవి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపెల్లి పోచయ్య కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్ మల్లేశం,దాసరి రాజమల్లయ్య, జంగం రవీందర్, చేరిన వారిలో ఎలగందుల మొండయ్య, మెరుగు లక్ష్మి, దాసరి నిర్మల ముఖ్యర మంజుల చింత కింది రమేష్ మొగిలి తిరుపతి సతీష్, రామా,మతంగి వజ్రమ్మ, నిషానిలక్ష్మి, ఎలాగందుల కళ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచం ఖ్యాతి భారత దేశ దిక్సూచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## ●135వ జయంతి వేడుకలలో డైరెక్టర్లు ఎం.తిరుమల రావు, కే. వెంకటేశ్వర్లు..




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు, విశిష్ట అతిథిగా డైరక్టర్ (పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు 135వ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు, దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్ధేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ గారికి ఇచ్చే ఘనమైన నివాళి అని, ఆయన ఆశయాలను పాటిస్తూ, మన ముందు తరాలకు కూడా ఆయన ఆశయాలను తెలియజేయాలని కోరారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షత కు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను, అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదే విధంగా మన సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మార్గనిర్దేశంలో మనం నూతన బొగ్గు గనులను ప్రారంభించుకుంటున్నాం అని అదే విధముగా మనమందరం కలసికట్టు గా పని చేస్తూ సంస్థకి 2026-27 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ని ఉత్పత్తి చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని, పూర్తిస్థాయి పని గంటలు సద్వినియోగం చేసుకోని, మన యంత్రాలను పూర్తి సమయం వినియోగిస్తే మనం 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి నుండి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రతి కార్మికుడు, అధికారి "ఇది నా కంపెనీ! దీన్ని నేను కాపాడుకోవాలి" అనే పట్టుదలతో, ఆలోచనతో ముందుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి, సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించిచడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, డైరక్టర్ (పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రతినిది కే.కమలాకర్, కార్పొరేట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, సింగరేణి ఎస్సి /ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి /ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ గంగారపు లింగ మూర్తి, ఎస్టి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బి.కృష్ణ మూర్తి , డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, సివిల్, పర్సనల్, ఈ అండ్ ఎం, సెక్యూరిటీ, ఇతర అధికారులు, ఎస్సి అండ్ ఎస్టి సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్తాబాద్ తహశీల్దార్ గా మహ్మద్ అబ్దుల్ పారూక్



**ముస్తాబాద్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)** ముస్తాబాద్ ఎమ్మార్వో రామచంద్రం బదిలీపై వేరే మండలానికి వెళ్ళగా అతని స్థానములో మండల ఎమ్మార్వో గా మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ సోమవారం బాధ్యతలు చేపట్టాడు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ షారూక్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాను ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుక వస్తే మీ సమస్యను త్వరలోనే పూర్తి చేస్తున్నా అని అన్నారు.



## నందిపేటలో పండగలా 135 వ అంబేద్కర్ జయంతి

**నందిపేట్ ఏప్రిల్ 14 (జనం సాక్షి):** నందిపేట డొంకేశ్వర్ మండలాలలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఆయన ప్రతిమల వద్ద పూలమాలలు వేసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా మండల కేంద్ర అంబేద్కర్ చౌరస్తాలో మండల కేంద్రం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చౌరస్తా మొత్తం నీలిరంగుల జెండాలతో నింపేసి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ అంబేద్కర్ జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా మహన్నదనా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వివిధ పార్టీలైన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, బహుజన పార్టీలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, ఇలా ఎవరికి తోచిన విధంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు జోహార్లు అర్పించారు. మండల ట్రస్మా, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షులు చుక్కబొట్ల దేవన్న మాట్లాడుతూ భీమ్రావు రాంజీ అంబేద్కర్ అనే పేరు, ఆయన ప్రతిమ లేని ప్రదేశం ఈ భారత దేశంలో ఎక్కడ లేదని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యుగ పురుషుడని కొనియాడారు. సమానత్వం కొరకు అంటరాని తనం అనే విష సంస్కృతిని రూపుమాపేందుకు ఎంతో దూరదృష్టిగా రాజ్యాంగ చట్టం కల్పించి అట్టడుగు వర్గాలకు న్యాయం చేసిన మహనీయుడు అన్నారు. మండల కేంద్రం అంబేద్కర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ.... అంబేద్కర్ లేకుంటే భారతదేశంలో బహుజనులకు రక్షణ కరువయ్యేదని ఆర్థికంగా, సామాజికంగా, న్యాయపరంగా సమాన హక్కులు ఉండేవి కావని, ఉక్కుపాదంతో అణిచివేసేవారని, ఈరోజు అనగారిన వర్గాల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామంటే ఆ బిక్ష అంబేద్కర్ పెట్టిన భిక్షేనని అన్నారు.

## భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

## మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)** కరీంనగర్‌లో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించడం, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటం ప్రజల కర్తవ్యమని అన్నారు. ప్రైవేటీకరణ ద్వారా రిజర్వేషన్లు బలహీనపరుస్తున్నారని విమర్శించి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుడికందుల సత్యం, జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, డి. నరేష్, నాయకులు పుల్లెల మల్లయ్య, రాయికంటి శ్రీనివాస్, అరవింద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**ముస్తాబాద్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో భారత రత్న, నవ భారత నిర్మాత, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అత్యంత అంగరంగా, వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను, ఉపసర్పంచ్ వెంకటేష్ వార్డు మెంబెర్స్ శివ్వని వివేక్, నగునూరి సత్య లక్ష్మి చందు, గ్రామ కార్యదర్శి పర్శరాములు, ఆవునూర్ సర్పంచ్ నక్క దాసరి రవి, మాజి సర్పంచ్ మిరియల్ కార్ శ్రీనివాస్, మాజి సర్పంచ్ కాశోల్లా పద్మ దుర్గాప్రసాద్, మాజి ఉపసర్పంచ్ కృష్ణవేణి బాలకృష్ణ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకని అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగెల్లి నాగరాజు, అంకని మురళి, జెల్ల రాజు, అంకని రంజిత్, నగునూరి దుర్గాప్రసాద్, చింత కింది అంజయ్య, కర్రోళ్ల నర్సయ్య, రొడ్డ దేవదాస్, కర్రోళ్ల బాలయ్య, జెల్ల భూమయ్య, మచ్చ లింగం, బాయి కాడి రాజయ్య, ఎలగందుల రాములు, మచ్చ చంద్రయ్య, జెల్ల ఎల్లం యువత స్టాలిన్, జోగెల్లి విష్ణు, లింగం పెల్లి బాలకృష్ణ, కర్రోళ్ల నవీన్, కాశోల్లా అంజి, రవి, రోడ్డ బాలరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు, సూత్రాలు, సమానత్వ భావన, సామాజిక న్యాయం పై ఆయన చేసిన పోరాటం గురించి మాట్లాడుకుంటూ అందరూ ప్రేరణ పొందారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, విద్య, సమానత్వం, హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన కలలుగన్న సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తం చేశారు.



## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ చిన్న కుమార్తె సుప్రజ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సుప్రజ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా నిలవాలని ఓదార్పు అందించారు. సుప్రజ ఆత్మకు శాంతి చేకూరా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, సయ్యద్ ఇక్బాల్, గాండ్ల మోహన్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం, యూసఫ్ లల్లు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించిన ఎంపీడీవో



**బోధన్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలోని సాలంపాడు క్యాంపు గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ మేరకు కూలీల జాబ్ కార్డును పరిశీలించడంతో పాటు కూలీలకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఎండ వేడి ఎక్కువగా ఉన్నందున కూలీలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా పని చేసిన తర్వాత నీడలో కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని తద్వారా కూలీలకు వడదెబ్బ రాకుండా ఉంటుందన్నారు. ఉపాధి పనులను పకడ్బందీగా చేపట్టాలని అదేవిధంగా కూలీలకు ప్రస్తుత ఎండాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఉపాధి కూలీలకు చేసిన పనికి వేతనం సైతం వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉపాధి కూలీలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గొట్టుముక్కల హరిత, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు ఉన్నారు.

## వీణవంక ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్



**వీణవంక ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళు లర్పించినవీణవంక బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పాలిట ఆశాజ్యోతి అభాగ్యుల పాలిట భవిష్యత్ క్రాంతి అసమనాతాలని చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క కుల మత వర్గ వైశ్యములు లేని జాతి కోసం అహర్నియాలు శ్రమించిన దర్శనీకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి దళితుడి పుస్తకంలో ఆయన అక్షరం భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత పాలన దక్షకుడు అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పథకాలను రెప్ప రెప్పలాడించిన ధన్యజీవి అంబేద్కర్ రాజ్యాంగం రచించిన గొప్ప దేశభక్తుడు దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే అని వారి జయంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక సర్పంచ్ దాట్ల వీరాస్వామి,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,ఉడుత కుమార్,మారం తిరుపతి రెడ్డి,కొండల్ రెడ్డి,అప్పని కొమురయ్య,నాగుల శీను,బొంగుని ఎల్లగౌడ్,వరుకొలు రాజు,కర్ర రమణారెడ్డి,హరికృష్ణ,మల్లేష్, కుమార్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగంతోనే దేశం పటిష్టం బిఆర్ఎస్ నేతలు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 14 ( జనం సాక్షి )**

భారత దేశం ఈరోజు సుస్థిరంగా, పటిష్టంగా నిలబడటానికి ప్రధాన కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం "జై భీమ్", "అంబేద్కర్ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర మైనారిటీ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, విద్యార్థి అధ్యక్షుడు బొంకూరి మోహన్, గడ్డం నాగరాజు, వివిధ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆర్ రవి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నయీం, అన్వేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలలో రైతులను వేధిస్తే సస్పెండ్ చేపిస్తా

### ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్

**ఎడపల్లి, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులను వేధిస్తే సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేపిస్తానని ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్ హెచ్చరించారు. మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుండి తాలు పోయిందని, సుతిల్లు, లారీల కోసం అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందువల్ల ప్రస్తుతం నిర్వహిస్తున్న నిర్వాహకులు రైతులను మాత్రం సతాయిస్తే ఐకెపి సిబ్బందిని సస్పెండ్ చేయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రతిరోజు నిర్వహించే ధాన్యం కొనుగోలు షీటును తనకు అందించాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. అవినీతికి పాల్పడే అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తప్పవని కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజేందర్, సీసీ సాయిలు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు శోభ మనిషా హేమలత, సిబ్బంది శాంత, నాయకులు ఆకుల శ్రీనివాస్ మల్లెపూల శ్రీనివాస్ బట్టు రమేష్ వార్డు మెంబర్లు బర్దిపూర్ విఠల్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



**గన్నేరువరం, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**

డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్యాల జగన్ రెడ్డి,విలాసారం రామచంద్రం,మచ్చ సాయి కృష్ణ,సందవేని ప్రశాంత్ యాదవ్,అరికాంతం అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై

## ప్రతిజ్ఞ చేసిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు

**బోధన్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :**

అంబేద్కర్ జయంతి సందర్బంగా 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మంగళవారం అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ, ఏఎంవీఐ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ కృష్ణ, కౌన్సిలర్లు, పోలీసు సిబ్బంది, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**

భారత రాజ్యాంగ శిల్పి బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానిక శివాజీనగర్ లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మహిల మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కసిపేట శివాజీ, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక , ఈదునూరి మల్లేష్ , అడ్డురి రాజేష్, బీజేపీ జిల్లా నాయకులు పెద్దపల్లి రవీందర్ , మహావది రామన్న, మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, కొమ్ము శ్రీనివాస్, అరిగెల శ్రావణ్ , దాసరి శ్రీనువాస్ , అలాగే స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి వంటి విలువలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరగాలన్నది ఆయన ముఖ్య లక్ష్యమని తెలిపారు.అలాగే, కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసంగాలు, స్మరణ కార్యక్రమాలు నిర్వహించి, చివరగా పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# దాతలు ముందుకు రాకపోతే నేనే కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా

సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) : ఇచ్చిన మాటకు కట్టుబడి సుల్తానాబాద్ లో అంబేద్కర్ విగ్రహాన్ని 50 లక్షలు రూపాయలతో ఐర్లాండ్ అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని, అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దాతలు ముందుకు రాకపోతే తానే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘన స్వాగతం లభించింది. ముందుగా పంచశీల జెండా ఆవిష్కరణ అనంతరం అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. అంబేద్కర్ అంటరానితనాన్ని నిర్మూలించడంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి తన జీవితాన్ని ధార పోశారని కొనియాడా రు. ముఖ్యంగా అట్టడుగు వర్గాలు రాజ్యాధికారాన్ని చేపట్టడానికి కోసం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు.రానున్న అంబేద్కర్ జయంతి వరకు సుల్తానాబాద్ లో ఐర్లాండ్ నిర్మాణంతోపాటు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, తొ గ్రి కొండ ప్రభాకర్, గరిగె శోభారాణి శ్రీనివాస్, కల్వల శంకరమ్మ ఓదెలు, ఉట్ల వర ప్రదీప్, గాజుల రాజమల్లు, చింతల రాజు, కందునూరి సమతా కుమార్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, అమ్మిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, టిపిసిసి మెదక్ జిల్లా అబ్జర్వర్ ఉట్ల వరప్రసాద్, సర్పంచులు కోదాటి సాయికిరణ్, గుండేటి దేవేందర్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యా తరి ప్రభాకర్,ఉపాధ్యక్షులు చిలుక రాజేశం ఆరేపల్లి రాహుల్ ఆరెపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యా తరి శ్యాంసుందర్ కదారి సునీల్ కల్లేపల్లి జానీ చిలుక సతీష్ బొల్లం లక్ష్మణ్ కోడి కనుకయ్య ముఖ్య సలహాదారు సంకెనపల్లి లక్ష్మణ్, న్యాయ సలహాదారులు కోడం అజయ్, రుద్రారపు నరసయ్య, కోశాధికారి అర్నకొండ నర్సయ్య, ఆసంపల్లి వాసు, పాల రామారావు, మొలుగూరి అంజయ్య గౌడ్, క్యాదాసి చంద్రమౌళి,న్యాతరి శ్రీనివాస్,తిప్పారపు దయాకర్, కల్లేపల్లి దేవేందర్, కల్లేపల్లి శంకర్, కన్నం గంగయ్య, జోగు శ్రీనివాస్, మద్దెల లింగమ్మ, కల్లేపల్లి రజని, పల్లె శ్రీనివాస్ ఆసంపల్లి కనకయ్య, పంగ తిరుపతి,ఆవునూరి సదయ్య,న్యాతరి శంకర్, ఆరేపల్లి కిరణ్,ఆరేపల్లి హేమన్ రాజు,చిలుముల ప్రదీప్,మియాపూర్ ఉప సర్పంచ్ పురెళ్ళ సదయ్య,క్యాదాసి సంజీవ్,రాజు,సంపత్, తోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ సంఘ నాయకులు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









## నారాయణపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా సాగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ గ్రామంలో ఐక్యత, సమానత్వ సందేశాలు ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగారెడ్డి ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, వార్డు సభ్యులు కల్లెపెల్లి దేవేందర్, మండల సదానందం, అన్నమనేని హరీష్ రావు, బాల్సాని రజిత, కుడుదల సదానందం, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, ఆకుల రాజయ్య, ఆకుల నాగేష్, ఎలిగేటి సదానందం, మారేడు గుండ సదానందం, కుమారస్వామి,పొన్నం రవి, కల్లెపెల్లి శంకర్ కుమార్,దేవేందర్, మహేష్, శ్రావణ్,అనిల్, వినోద్, రవి, భరత్, సాయి, పృథ్వీరాజ్, సాయి తిరుపతి, సాగర్, స్వామి, దుర్గ స్వామి ప్రతాప్ రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా అంబేద్కర్ కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



## అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**- సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్**

ఎలిగేడు,ఏప్రిల్ 14(జనంసాక్షి) : అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ర్యాకల్దేవ్ పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ పేర్కొన్నారు. ఎలిగేడు మండల పరిధిలో ఉన్న ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో మంగళవారం రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, దళిత హక్కుల కోసం ఎంతో కృషి చేసి భద్రతను కల్పించారన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి అశోకు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వివోఏ లు, గ్రామ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



సుల్తానాబాద్,ఏప్రిల్ 14 (జనంసాక్షి) : అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సజ్జద్, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నీరటి శంకర్, ఆరేపల్లి రాహుల్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారులు సిసి కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలి

**ఎస్సై చంద్రకుమార్**

సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) : స్వర్ణకారులు తమ షాపుల్లో విధిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సూచించారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో మంగళవారం జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రికవరీ కేసులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, స్వర్ణకారులు బంగారు ఆభరణాల తయారీ, ఇతరత్రా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. వివాదాస్పద వ్యక్తులు వచ్చిన సందర్భాల్లో గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. లావాదేవీలకు వచ్చేవారి ఆధార్ కార్డులను కూడా పరిశీలించాలన్నారు. అవసరమైతే జిరాక్స్ కాపీలను స్వీకరించాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరుపవద్దని స్పష్టం చేశారు. వారి కుటుంబ నేపథ్యాన్ని కూడా గమనించాలన్నారు. పెద్ద మొత్తంలో బంగారం తీసుకోవచ్చు వారిని ప్రధానంగా గమనించాలని ఎస్సై తెలిపారు.గతంలో పోలీస్తే రికవరీ కేసులు తగ్గాయని ఆయన అన్నారు.రికవరీల విషయంలో అకారణంగా పోలీసులు వేధింపులు జరపరని స్పష్టం చేశారు. స్వర్ణకారులు ఎప్పటికప్పుడు తమకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసు ,ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ రాజు ,కోశాధికారికనపర్తి భాస్కర్ ,గౌరవ అధ్యక్షుడు వెంకట నరసయ్య ,ముఖ్యసలహాదారులు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న),జిల్లా మండల నాయకులు పోలాస సత్యనారాయణ ,ఈశ్వర చారి ,రామ్మూర్తి ,కట్టనాగేష్ రాజమౌళి ,శ్రీధర్ ,ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అసమానతలను తొలగించి సకల జనులకు సమన్యాయం చేకూర్చాలిఅని బాబా సాహెబ్ ఆశయాలను నిజం చేస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'సబ్ కా సాథ్ సబ్ కా వికాస్' స్ఫూర్తితో ముందుకు సాగుతుందన్నారు.సామాజిక సాధికారత దిశగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రక అడుగులే ఆ మహనీయులనికి మనం అర్పించే నిజమైన నివాళని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాన్ కి బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్,బండారి లత,వడ్లకొండ శశి వర్ధన్, ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య,పోచంపల్లి ఈశ్వర్, గోస్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

